COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : జనవరి 17, 2017.

## రెసిడెంట్ డాక్టర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలి

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ రెసిడెంట్ డాక్టర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) డిమాండ్ చేస్తున్నది.

పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యను పూర్తి చేసుకుని సీనియర్ రెసిడెంట్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలందిస్తున్న డాక్టర్లకు 8 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం అన్యాయం. తీవ్రమైన పోటీలో నిలబడి ఉన్నత చదువులు పూర్తి చేసుకొని సేవా వృత్తిలో వున్న డాక్టర్లు వేతనాలకోసం రోడ్డెక్కవలసిన పరిస్థితి ఏర్పడడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు. రోగులపై కేంద్రీకరించి వైద్యం చేయవలసిన డాక్టర్లు వేతనం కోసం ఎదురుచూసే పరిస్థితి వల్ల ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే సామాన్య ప్రజల వైద్య సేవలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. సీనియర్ రెసిడెంట్లకు వేతన బకాయిలను వెంటనే చెల్లించడంతోపాటు ఇక నుండి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనం చెల్లించే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి